** ఒంగోలు వార్తలు **

# 60 ఏళ్ల తపస్సు ఫలించింది ముసి ప్రాజెక్టు వచ్చింది!



ప్రాజెక్టు కృషికుడు
శ్రీ రొండా నారపరెడ్డి



ప్రాజెక్టును మంజూరుచేసిన
మంత్రి శ్రీ సిద్దారెడ్డి

దాదాపు 60 ఏళ్ళక్రితంనుండి ఆందోళన-కృషి సాగుతుండినా ఫలించని ముసి ప్రాజెక్టు యిన్నాళ్ళకు, ప్రభుత్వం దగ్గర యే అభివృద్ధి పనులకు రాగిదమ్మిడీకూడా లేక అవస్థపడుతున్న యీ దశలో శాంక్షనై వచ్చిందం టే ఆశ్చర్యంగానేవున్నది. 1903 నుండి ఆందోళన సాగుతున్న ప్రాజెక్టుయిది.

ఆంధ్ర కేసరి ప్రకాశంపంతులుగారి జన్మభూమి అయిన వల్లూరుదగ్గర, మొన్న 19 తేది సాయంత్రం, ప్రాజెక్టుస్థలంవద్ద శంకుస్థాపన జరిపేదానికి వీలైనందువల్ల చెరువుగట్టువద్ద నీటిపారుదలమంత్రి శ్రీ శ్రీం సిద్దారెడ్డిగారు శంకుస్థాపనచేశారు. ఈ ప్రాజెక్టు అవతరణకోసం ప్రత్యేక కృషిచేసిన శ్రీ రొండా నారపరెడ్డిగారు అధ్యక్షతవహించారు.

ఇన్నాళ్ళకు చిన్ననీటివనరుల పథకం పేరుతో 15 లక్షలకు మించకుండా (పూర్తయ్యేనాటికి ఈ ఎస్టిమేషను మొత్తం ఎంతదాకావెళ్తుందో అప్పుడే ఎట్లా చెప్ప గలం?) రెండుదశలుగా నిర్ణయింపబడి అమలుకు నోచుకున్న ప్రాజెక్టు యిది. మొదటిదశలో దాదాపు 8 లక్షలు ఖర్చవుతుందట. లక్ష్మక్కపాలెం దగ్గర కట్టే ఆనకట్టనుండి నప్లయి ఛానల్ పొందూరు, గొడమలూరుమీదుగా కాకుమంటివర్రి, అక్కడనుండి మల్లవరప్పాడుమీదుగా వల్లూరుచెరువులో కలుస్తుందట. మొదటిదశలో వల్లూరు, వాసేపల్లిపాడు బాగుపడితే; రెండోదశలో పెళ్ళూరు, అల్లూరు గ్రామాదులు బాగుపడి కరువు బాధనుండి నివారింపబడుతాయి. మొదటి దశలో అయ్యే మొత్తం 8½ లక్షల ఖర్చు వివరం యిట్లావుంది: ఆనకట్టకు 5 లక్షలా 20 వేలు; కాలువలకు 1 లక్ష 70 వేలు; భూములపై ప్రభుత్వం చెల్లించాల్సిన నష్ట పరిహారం 1½ లక్ష ఖర్చవుతుందట. మొదటిదశక్రింద యింత ఖర్చుపెడితే 2587 ఎకరాలు; రెండోదశక్రింద 1763 ఎకరాలు సాగులోకి వస్తుందట. ఇదీ యీ

—కొరవ 10 వ పేజీలో

### ఆర్. డి. ఓ. ముందరే రాళ్లవర్షం – కొట్లాట!

ప్రభుత్వం అంటే, చట్టం అంటే ప్రజల్లో ఏపాటి గౌరవభావ మున్నదో యీ చిన్న సంఘటన చూడండి:

ఒంగోలు ఆర్. డి. ఓ. ఆఫీసు ముందు మేదరమెట్ల గ్రామంలోని ఇరుపార్టీలవారిమీద అద్దంకి పోలీసువారు ఇటీవల దొమ్మీకేసు పెట్టగా, వారు కోర్టు ఆవరణలో కూర్చునుంటే తగాదా ఎందుకు వచ్చిందో అకస్మాత్తుగా కొట్లాటకు దిగారు. నాలుగు లారీలరాళ్లు రోడ్డుమీదవి అయిపోయినదాకా రాళ్ళవర్షం కురిపించుకున్నారట. తరువాత ఆర్. డి. ఓ. గారు పోలీసు అధికారులకు ఫోనుచేసి పిలిపించవల్సి వచ్చిందట. పోలీసు వచ్చేసరికి కొట్లాట ఆగిపోయిందట. బహుశా రాళ్ళు అయిపోయి వుండవచ్చు!




## అవి, ఇవి – అన్నీ!

### కలెక్టరు కార్యక్రమం

కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. శంకరన్‌గారి జూలై కార్యక్రమం–

5 తేది ఆత్మకూరు; 6 తేది సిద్ధీపురం వెంగారెడ్డిపల్లె, నరమలిపాళెం, నెల్లూరు; 7 కందుకూరు, కొండాపి; 8 కనిగిరి, దర్శి; 9 దర్శి, పొదిలి; 10 నెల్లూరుకు రాక; 11 నెల్లూరు; 12 కావలి; 13 ఉదయగిరి; 14 నెల్లూరు రాక; 15, 16 నెల్లూరు; 17 గూడూరు; 18 సూళ్లూరుపేట; 19 నెల్లూరుకు రాక; 20, 21, 22 నెల్లూరు; 23 కనిగిరి; 24 పొదిలి, దర్శి; 25, 26, 27, 28 నెల్లూరు; 29, 30, 31 కార్యక్రమం తర్వాత ప్రకటింపబడుతుందట.

### బిచ్చి చక్కెర

'ఆదిఆంధ్రరైతు' లో చక్కెరబాధ ప్రకటింపబడిన తర్వాత; ఆర్. డి. ఓ., డి.

—కొరవ 11 వ పేజీలో


ఎటువంటి పంటకైనా
ఎటువంటి భూమికైనా
↓
సుఫల
20 : 20
(ట్రాంబే వారి సరికొత్త మిశ్రమ ఎరువు)

సుఫల

సుఫలలో ఏమున్నది?

నత్రజని 20 శాతము - ఇందులో

- 48 శాతము నైట్రేట్ రూపంలో ఉండి వెంటనే మొక్కలు నవకంగా పెరగటానికి తోడ్పడుతుంది.
- 52 శాతము అమోనియా రూపంలో పెరిగే పంటకు సహాయపడి వృద్ధిచేస్తుంది.

ఫాస్ఫేటు 20 శాతము

- నూటికి నూరుపాళ్ళు సంపూర్ణంగా వినియోగం అవుతుంది. అందులో 30 శాతం వెంటనే నీటిలో కరిగి మొక్కలు వెంటనే పీల్చుకునే రూపంలో వుంటుంది.

ఇతర పోషక పదార్థములు –

- మెగ్నీషియం – మెగ్నీషియం ఆక్సైడ్‌గాను దాదాపు 1 . 75 శాతము.
- గంధకం – సల్ఫర్ ట్రైఆక్సైడ్‌గా 1 శాతము.
- కాల్షియం – కాల్షియం ఆక్సైడ్‌గా 14 శాతము.

★ ఆంధ్రరాష్ట్రంలో ప్రతిచోటా అనుమతి పొందిన మా స్థానిక డీలర్లవద్ద సమృద్ధిగా లభిస్తుంది ★
★ ఉచిత భూసార పరీక్షకు, వ్యవసాయ విషయాల సలహాలకు క్రింది చిరునామాకు వ్రాయండి ★

ప్రాంతీయ ఆఫీసు:-

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ట్రాంబే యూనిట్,
5-10-173, ఫతేమైదాన్‌రోడ్డు, హైదరాబాద్ - ఫోన్ - 37616.

